అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 06 మే 2023 పేజీలు : 04

# రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తున్నాం

- ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో నమ్మకం ఉంది
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలపై ప్రజలు సానుకూలంగా ఉన్నారు
- నాడు - నేడు వైద్యం పథకానికి రూ.3,830 కోట్లు ఖర్చు చేస్తున్నాం
- జిల్లాలో మెడికల్ కాలేజీ విస్తరణ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అభివృద్ధికి సహకారం అందిస్తాం
- రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యశాఖ మంత్రి విడదల రజిని




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి విడదల రజిని, ఆసుపత్రిలో రోగితో మాట్లాడుతున్న మంత్రి విడదల రజిని

**అనంతపురం కలెక్టరేట్, మే 5 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రజల్లో ప్రజా వైద్యంపై నమ్మకం గొప్పగా వుందని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబసంక్షేమ మరియు వైద్య విద్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. ప్రభుత్వాసుపత్రిలో ఎలాంటి వైద్యసేవలు అందుతున్నాయి, లంచాలు ఎవరైనా అడుగుతున్నారా, మందులు ఉచితంగా ఇస్తున్నారా, టెస్టులు బయట చేయించుకోవాలని సూచిస్తున్నారా అని ప్రభుత్వం తరుపున తామే ప్రశ్నలు అడుతున్నప్పుడు మెజార్టీ ప్రజలు సానుకూలంగా స్పందిస్తున్నారన్నారు. రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య మంత్రి విడదల రజిని శుక్రవారం అనంతపురం జిల్లాలో పర్యటించారు. మొదట ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో ప్రజాప్రతినిధులను కలిసి నేరుగా సర్వజన ఆసుపత్రిలో తనిఖీ నిర్వహించారు. ఆసుపత్రిలో పిల్లల విభాగం, గర్భిణీల విభాగంలో రోగులను ఆత్మీయంగా పలుకరిస్తూ వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో ఎంఒటి ఆపరేషన్ థియేటర్‌ను ప్రారంభించారు. అటు నుండి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్య సిబ్బందితో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజావైద్యం మెరుగు పరిచేందుకు ప్రభుత్వం విప్లవాత్మక చర్యలు చేపట్టిందన్నారు. గ్రామాల్లో వైద్యులు ఇంటింటికి వెళ్లి రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు, మందుల పంపిణీ చేపట్టే ఫ్యామిలీ డాక్టర్ విధానం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. 49 వేల మంది పైచిలుకు మంది వైద్య సిబ్బంది నియామకాలు చేపట్టడంపై ఇతర రాష్ట్రాలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయన్నారు. ప్రజావైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం జీరో వేకెన్సీ విధానాన్ని అవలంభిస్తోందన్నారు. 3820 కోట్ల ఖర్చుతో చేపట్టిన నాడు - నేడు వైద్యం పనులతో మౌళిక వసతులు ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చెందాయన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 17 మెడికల్ కాలేజీలు మంజూరు చేసి నిర్మాణాలు ప్రారంభించామన్నారు. వాటిలో ఐదు కాలేజీల్లో వచ్చే విద్యా సంవత్సరం నుండి అడ్మిషన్లు బోధన తరగతులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. విజయనగరం, నంద్యాల, ఏలూరు, మచిలీపట్నం కాలేజీల్లో అడ్మిషన్లకు అనుమతులు వచ్చాయని, రాజమండ్రి మెడికల్ కాలేజీకి సైతం అనుమతి దక్కుతుందని ఆశాబావం వ్యక్తం చేశారు. జిల్లాలో మెడికల్ కాలేజి విస్తరణ కోసం మంజూరు చేసిన 300కోట్ల విలువైన పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రికి ప్రత్యేక బడ్జెట్ కావాలి - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి**

అనంతపురం సర్వజన ఆసుపత్రికి ఇతర జిల్లాల నుండి సైతం ప్రజలు రావడం వల్ల నిత్యం 1800 నుండి 2 వేల మంది ఒపి సేవలు వద్ద వుండే పరిస్థితి వుందని, రద్దీకి అనుగుణంగా సరస్వజన ఆసుపత్రి సామర ్థ్యం 550 పడకలకు, ఎంసిహెచ్ బ్లాక్ సామర ్థ్యం 600పడకలకు, ఎంసిసి సామర్థ్యం 200 పడకలకు పెంచాల్సి వుంది. క్యాజువాలిటీని సైతం 75 పడకలకు పెంచాలని, పడకల ఏర్పాటు చేసుకునేందుకు నూతన గదులు నిరి ్మంచుకోవాల్సిన అవసరం వుంది. మెడికల్ మిగతా 2 లో

# హైకోర్టు తీర్పు పేదల విజయం

- చంద్రబాబుకు బ్యాడ్‌టైం స్టార్ట్ అయింది - రైతుల గురించి మాట్లాడే నైతికత చంద్రబాబుకు లేదు - మంత్రి రోజా విమర్శలు




విలేకర్లస మావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి ఆర్‌కె.రోజా , కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే, నేతలు

**అనంతపురం సిటీ, మే 5 ప్రభాతవార్త**

అమరావతి ప్రాతంలో పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వవచ్చని హై కోర్టు ఇచ్చిన తీర్పు పేదల విజయమని రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి రోజా పేర్కొన్నారు. అనంతపురం నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఒక ప్రైవేట్ రెస్టారెంట్ ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు రోజా, అంజాద్‌బాషా, స్థానిక ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, సినీ నటుడు అలీ తదితరులు పాల్గొన్నారు. హోటల్ ప్రారంభ కార్యక్రమం అనంతరం మంత్రి రోజా విలేకర్లతో మాట్లాడుతూ.. అమరావతి ప్రాంతంలో ఇళ్ల స్థలాల కోసం పేదలకు, పెత్తందారులకు జరిగిన పోరాటంలో నేడు హైకోర్టు తీర్పు ద్వారా పేదలు గెలుపొందారన్నారు. అమరావతి ప్రజా రాజధాని అని చెప్పుకున్న చంద్రబాబునాయుడు పేదలకు ఇంటి స్థలాలు ఇస్తుంటే దానిని అడ్డుకునే ప్రయత్నం చేశారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బిసిలు లేకుండా అది ప్రజారాజధాని ఎలా అవుతుందని ఆమె ప్రశ్నించారు. నేడు హై కోర్టులో పేదలకు అమరావతి ప్రాంతంలో పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వడం కానీ, మొన్న అమరావతి ప్రాంతంలోజరిగిన ఇన్‌సైడ్ ట్రేడింగ్‌లో సిట్ దర్యాప్తునకు సు ప్రీం కోర్టు అనుమతి ఇవ్వడం కానీ శుభ పరిణామం అన్నారు. నెట్‌కెంట్ చంద్రబాబునాయుడుకి ఈ రెండు తీర్పులు చెంప పెట్టు లాంటివని, ఈ తీర్పులతో చంద్రబాబునాయుడుకు బ్యాడ్‌టైం స్టార్ట్ అయిందని ఆమె పేర్కొన్నారు. పాపాలు పండే రోజులు దగ్గర్లో ఉన్నాయని జగనన్న చెప్పినట్లు దేవుడు ఉన్నాడని, తప్పు చేసిన చంద్రబాబుతోపాటు అమరావతి ప్రాంతంలో బినామీల పేరిట భూములు కొనుగోలు చేసిన ప్రతి ఒక్కరూ తొందరలోనే జైలుకు వెళ్లాల్సి వస్తుందని ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో 31 లక్షల ఇళ్ల నిర్మాణాలు చేపడుతూ గతంలో ఎన్ని ఊర్లు ఉన్నాయో నేడు అన్ని జగనన్న కాలనీలను నిర్మిసుత్న్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. పేదలకు మేలు చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంత వరకైనా మ ఉందుకు వెళ్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అమరావతి ప్రాంతంలో జరిగిన ఇన్‌సైడ్ ట్రేడింగ్‌లో చంద్రబాబునాయుడు, నారా లోకేష్ దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్, బాలకృష్ణ వియ్యంకులు, పరిటాల సునీత, పయ్యావుల కేశవ్, నారాయణ వంటి ఎందరో టీడీపీ నేతల బాగోతాలు బయటికి వస్తాయని మంత్రి రోజా పేర్కొన్నారు. నేడు అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సిద్దంగా ఉన్నారన్నారు. రైతులకు మిగతా 2 లో

# మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

- మంచి చేశామనిపిస్తేనే ఓటు వేయండి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి




ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే,జడ్పీచైర్మెన్,మహిళలు, సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి

**ఆత్మకూరు మే 5 ప్రభాతవార్త**

మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని,మహిళలు ఆర్థిక స్వాలంబన దిశలో పయనింప చేస్తేనే అభివృద్ధి సాధ్యపడుతుందని రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం మూడవ విడత వైఎస్ఆర్ ఆసరా పథకం చెక్కుల పంపిణీ కార్యాక్రమం ఆత్మకూరు మండల కేంద్రంలో ఏర్పాటుచేయడం జరిగింది.మెదటగా మహిళలు ఎమ్మెల్యే,జడ్పీ ఛైర్మెన్ ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అథితులుగా ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి,జడ్పీచైర్మెన్ బోయ గిరిజమ్మ హాజరైన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని,ఆర్థిక స్వాలంబన దిశలో పయనిస్తేనే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు.చంద్రబాబునాయుడు ప్రజలను ఓటర్లుగా చూస్తే జగనన్న కుటుంబ సభ్యుల్లా చూస్తున్నారని,చంద్రబాబు మాదిరి జగనన్న ఓటు బ్యాంకు రాజకీయాలు చేయడం లేదని,అర్హులైన ప్రతి ఒక్కరికి పారదర్శంగా పథకాలు అందజేస్తున్నారు.అందుకే ఓట్లు అడగడం లేదు మీకు మంచి చేశామనిపిస్తేనే ఓట్లేయండన్నారు.వైఎస్ఆర్ ప్రభుత్వ పాలనలో నియోజకవర్గానికి 25వేల ఇళ్లు తీసుకోచ్చామని, పరిటాల సునీత ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో ఐదేళ్లలో కేవలం 1250 ఇళ్లు తీసుకొచ్చారని ప్రకాష్‌రెడ్డి ఎద్దేవాచేశారు.ఓట్లు వేసి గెలిపించిన తర్వాత ఐదేళ్లకు మరోమారు ఓట్లను అడిగేందుకు మీ ముందుకు వచ్చినప్పుడు మేము పలాన పని చేశామని చెప్పుకునేందుకు ఏదైనా ఉండాలన్నారు.పరిటాల సునీత,భర్త రవీంద్ర 25 ఏళ్లుగా ఎమ్మెల్యేలుగా,మంత్రిగా పనిచేసిన చేసిందేమని అడిగితే చెప్పుకునేకేమీ లేవన్నారు.అదే మీ ప్రకాష్‌రెడ్డి మీ బిడ్డ,తమ్ముడు,ప్రకాష్‌రెడ్డి పేరూరు డ్యాంకు నీళ్లు తీసుకొచ్చాడని సగర్వంగా చెప్పుకునేలా చేశానని తెలిపారు.పేరూరు డ్యాంకు నీళ్ళు రావడంతో నియోజక వర్గంలోని ఆరు మండలాల్లోనూ భూగర్భ జలాలు పెరిగాయని,కొన్నేళ్లు ్ళగా నీళ్లు రాని అనేక చెరువులకు నీళ్లిచ్చామన్నారు. ఇప్పుడు ఏప్రాంతానికి వెళ్లిన గ్రామాలు పచ్చగా కన్పిసు ్తన్నాయని,రైతులు పంటలు పండిస్తూ సంతోషంగా జీవిస్తున్నార న్నారు. పంట దెబ్బతింటే జగనన్న ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తాడనే ధైర్యం,పంటల భీమా ఇస్తాడనే నమ్మకంతో రైతులు ఉన్నారన్నారు.మీరందరి అభిమానంతో డెయిరీ నిర్మాణం పూర్తిచేసి, ట్రయల్‌రన్ కూడా సక్సెస్‌గా పూర్తి చేశామన్నారు.తర్వలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదగా ప్రారంభిస్తామన్నారు.డైయిరీ ద్వారా నియోజకవర్గంలో 10వేలు మంది మహిళా పాడిరైతులకు లబ్ధి జరగబోతోందన్నారు. చంద్రబాబు ప్రభుత్వ డెయిరీని మూతపడేలా చేసి తన ప్రైవేట్ డెయిరీని తీసుకొచ్చిడని,చంద్రబాబు 25 ఏళ్ల కాలంలో రోజుకు 16 లక్షల లీటర్లు,ఒక్కో లీటరుపై రూ,25 చొప్పున నెలకు 120 కోట్లు,సంవత్సరానికి 1500 కోట్లు,25 ఏళ్లలో 40 వేల కోట్ల రూపాయలు పాడి రైతుల శ్రమను దోపిడి చేసిన దుర్మార్గుడు చంద్రబాబు నాయుడని మండిపడ్డాడు.జాకీ కంపెనీ ప్రకాష్‌రెడ్డి వల్లే పోయిందని మిగతా 2 లో



చెక్కును పంపిణీ చేస్తున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి

# తాడిపత్రిలో జెసి ప్రభాకర్‌రెడ్డి రూటే వేరు

- నోటి దురుసుతో దూరం అవుతున్న అభిమానులు, నాయకులు
- చివరకు పాత్రికేయులపైన తరచూ నోటి దురుసు
- గ్రామస్థాయిలో పాతతరం నాయకులకు చెల్లు చీటి
- వాళ్లకు పోటీగా ఎక్కడికక్కడ కొత్త వారిని ఎగదోయడం
- 2014లో ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి అదే తీరు

**అనంతపురం, మే 5 ప్రభాతవార్త బ్యూరో**

తాడిపత్రి శాసనసభ స్థానం నుంచి 30 ఏళ్లపాటు వరుసగా శాసనసభ్యునిగా ఎన్నికై రాష్ట్రంలోనే తనదైన గుర్తింపును తెచ్చుకున్న నేతగా సీనియర్‌నేత, మాజీ మంత్రి జేసి దివాకర్‌రెడ్డికి పేరుంది. ఒకవైపు తాడిపత్రి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో పయనింపజేసి మరోవైపు మండలాల్లో, గ్రామాల్లో తనను నమ్ముకున్న వారికి అండగా నిలబడుతూ వచ్చారు. గ్రామ, మండల స్థాయిలో తగిన గౌరవం, విలువ ఇచ్చి వారి హృదయాల్లో నిలిచిపోయారు. అధికారులతో పనులు చేయించేటప్పుడు కొన్ని సందర్భాల్లో సీరియస్ అయ్యే వారేకానీ ఎప్పుడు నోటి దురుసు ఉండేదికాదు. అయితే ఇప్పుడు మాజీ మంత్రి జేసి దివాకర్‌రెడ్డి సోదరుడైన జెసి ప్రభాకర్‌రెడ్డి రూటే సపరేట్. ఆయన తీరు విమర్శలకు తావిస్తోంది. తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే అయిన, ప్రస్తుతం తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి నోటి దురుసు వల్ల తాడిపత్రి నియోజకవర్గంలో టిడిపి నాయకులు, కార్యకర్తలతోపాటు పాత్రికేయులు కూడా ఇక్కట్లకు గురవుతున్నారు. పత్రికల్లో రాయలేని భాషలో నోటికొచ్చినట్లు జెసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతుండటం విమర్శలకు తావిస్తోంది. ఇతరులు చెప్పిన చాడీలు విని, అది కరెక్టా, కాదా అని తెలుసుకోకుండా కింది స్థాయి టీడీపీ నాయకులు, కార్యకర్తలపై పలు సార్లు నోటి దురుసుగా వ్యవహరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అధికారులు, పాత్రికేయులపైన కూడా జెసి ప్రభాకర్‌రెడ్డి, నోటి దురుసుతో చిందులు వేయడం విమర్శలకు తావిస్తోంది. 2014 శాసనసభ ఎన్నికల వరకు జెసి దివాకర్‌రెడ్డి ఎమ్మెల్యేగా, మంత్రిగా కొనసాగారు. ఎందరో ముఖ్యమంత్రుల క్యాబినెట్‌లో పని చేసి పేరు తెచ్చుకున్నారు. రాష్ట్ర రాజకీయాల్లోనే జెసి దివాకర్‌రెడ్డి చక్రం తిప్పారు. 2014 ఎన్నికల్లో టీడీపీ తరుపున తాడిపత్రి అసెంబ్లీ స్థానానికి జేసి ప్రభాకర్‌రెడ్డి పోటీ చేయగా అనంతపురం పార్లమెంట్ స్థానానికి జెసి దివాకర్‌రెడ్డి పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో ఇద్దరు గెలుపొందారు. 2014 ఎన్నికల్లో తాడిపత్రి స్థానం నుంచి జెసి ప్రభాకర్‌రెడ్డి గెలిచినప్పటి నుంచి తన రూటే సపరేటు అన్నట్లు వ్యవహరిస్తూ వచ్చారు. నోటి దురుసుగా వ్యవహరించడం వల్ల తాడిపత్రి శాసనసభ స్థానంలో జెసి దివాకర్‌రెడ్డికి అండగా నిలబడిన ఎందరో ద్వితీయ శ్రేణి నాయకులు జెసి వర్గానికి దూరం అవుతూ రావడం, సైలెంట్‌గా ఉండి పోవడం జరిగింది. 2014 నుంచి 2019 ఎన్నికల వరకు ఎమ్మెల్యేగా జెసి ప్రభాకర్‌రెడ్డి పలు సందర్భాల్లో వ్యవహరించిన తీరు విమర్శలకు తావిచ్చింది. గ్రామ, మండల స్థాయి నుంచి తమ వద్దకు వచ్చిన నాయకులను తనదైన శైలిలో అవహేళన చేస్తూ మాట్లాడిన సంఘటనలు కూడా ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎక్కువ మంది కార్యకర్తలు అభిమానుల మధ్యలో అవహేళన చేస్తూ మాట్లాడటం వల్ల మండల, గ్రామస్థాయి నాయకులు ఇబ్బంది పడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. అదే సమయంలో కొన్ని పంచాయితీల్లో ముఖ్యమైన నాయకులకు పోటీగా అదే మిగతా 2 లో

# నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి వైఎస్ఆర్ కళ్యాణమస్తు,షాదీతోఫా

-440 మందికి రూ.3.12 కోట్లు పంపిణీ - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు



వీడియో కాన్ఫరెన్స్‌హాలులో ప్రత్యక్ష ప్రసారం వీక్షిస్తున్న కలెక్టర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు వధూవరులు

**శ్రీసత్యసాయిజిల్లా, మే 05, ప్రభాతవార్త ప్రతినిధి:**

శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా 440 మంది లబ్ధిదారులకు రూ.3.12 కోట్ల రూపాయలను వైఎస్ఆర్ కల్యాణమస్తు/షాదీ తోఫా క్రింద పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు తెలియజేశారు. శుక్రవారం తాడేపల్లి కార్యాలయం నుండి ఈ పథకం క్రింద మార్చి, 2023 త్రైమాసికానికి సంబంధించి ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి మొత్తాలను జమచేసే కార్యక్రమాన్ని పుట్టపర్తి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ పి.అరుణ్‌బాబు, మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి, మున్సిపల్ ఛైర్మన్ తుంగ ఓబుళపతి, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, ఎస్‌సి వెల్ఫేర్ సూపరింటెండెంట్ మంజునాథ, ఎవిసడబ్ల్యూఓ శ్రీరాములు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఈ పథకం క్రింద ఎస్‌సి కెటగిరిలో 76 మందికి లక్ష రూపాయల చొప్పున 76 లక్షలు, ఎస్‌సి క్యాటగిరి ఇంటర్‌క్యాస్ట్ వివాహం చేసుకున్న ఒక జంటకు రూ.1.20లక్షలు అందించడం జరిగిందన్నారు. ఎస్‌టి కేటగిరి క్రింద 25 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున 25 లక్షలు, బిసి క్యాటగిరి క్రింద 258 మందికి ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున 1.29 కోట్లు, బిసి క్యాటగిరి ఇంటర్ క్యాస్ వివాహం చేసుకున్న 6 మందికి రూ.75 వేల చొప్పున 4.50 లక్షలు, జమచేయడం జరిగిందన్నారు. అలాగే మైనారిటీ క్యాటగిరి క్రింద ఒక్కొక్కరికి రూ.1 లక్ష చొప్పున 66 మందికి 66 లక్షలు, వికలాంగుల క్యాటగిరి క్రింద 7 మందికి ఇక్కొక్కరికి రూ.1.50 లక్షల చొప్పున రూ.10.50 లక్షలు జమచేయడం జరిగిందన్నారు. అలాగే బిసిఓ డబ్ల్యూడబ్ల్యూబి కేటగిరిలో ఒక లబ్ధిదారుకు రూ.40 వేలు లబ్ధికలిగినట్లు తెలియజేశారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలలోని ఆడపిల్లలకు వైఎస్ఆర్ కల్యాణమస్తు కింద, ముస్లి మైనారిటీ వర్గాల ఆడపిల్లలకు వైఎస్ఆర్ షాదీతోఫా కక్రింద ఆర్థికసహాయం అందించినట్లు తెలియజేశారు. కులాంతర వివాహం చేసుకున్న వారి ఖాతాల్లోకి నేరుగా ఆర్థిక సమాయాన్ని జమచేయడం జరిగిందని, అదే కులంలో వివాహం చేసుకున్న వధువులకు వారి తల్లుల ఖాతాలలో ఆర్థిక సహాయం జమచేయడం జరిగిందన్నారు. ఈ ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగంచేసుకోవాలని కలెక్టర్ కోరారు.



మెగా చెక్‌ను అందిస్తున్న జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు

# మహిళా పోలీసులతో ప్రజలకు మరింత చేరువ




సమావేశంలో మాట్లాడుతున్న అనంతపురంరేంజ్ డిఐజి ఆర్.ఎన్.అమ్మిరెడ్డి ,మహిళా పోలీసులకు అవార్డు అందిస్తున్న దృశ్యం

- సైబర్ క్రైంపై అవగాహన పెంచుకోవాలి
- బాల్యవివాహాల నిర్మూలనతోనే నవనాగరికి భారతావని
- అనంపురంరేంజ్ డిఐజి ఆర్.ఎన్.అమ్మిరెడ్డి

**పుట్టపర్తి, మే 05, ప్రభాతవార్త**

మహిళ పోలీసుల చేరికతో పోలీస్ వ్యవస్థ ప్రజలకు మరింతచేరువైందని అనంతపురంరేంజ్ డిఐజి ఆర్.ఎన్.అమ్మిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని సాయి అరామం నందు ఫంక్షన్ హాలు నందు డిఐజి ఆర్.ఎన్.అమ్మిరెడ్డి, జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డిలు మహిళాపోలీసులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందరభంగా డిఐజి అమ్మిడిరెడ్డి మాట్లాడుతూ, మహిళా పోలీసుల సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని, గ్రామ విలేజ్ పోలీస్ ఆఫీసర్లతో సమన్వయం చేసుకొని విధులు నిర్తహిస్తే పూర్తీ సమాచారం చేరుతుందన్నారు. గృహ హింస, వరకట్నం, లైంగిక వేధింపులు, ఈవ్‌టీజింగ్, వంటి సామాజిక దురాచారాలపై తరచుగా సమాచార సేకరణ చేసి నిరంతరం తమ స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు చేరవేస్తూ నేర ఇవారణలో భాగస్వాములు అవ్వాలన్నారు. ప్రతి రోజూ మీ పరిధిలోఇ కళాశాలలు, పాఠశాలలు, అంగన్‌వాడీ, హాస్టళ్ళను సందర్శించి మహిళలపై జరుగుతున్న నేరాలైన గుడ్ టచ్-బ్యాడ్ టచ్, ఫోక్సో చట్టం, ప్రేమ వలలో పడి పారిపోవుట, దిశ యాప్ రిజిస్ట్రేషన్, సోషల్ మీడియా మోసాలు, రహదారి భద్రత సూత్రాలు మిగతా 4 లో

02ATP27_02ATP27.qxd 05-05-2023 PM 11:03 Page 1



## అంజన్న మాన్యానికి రక్షణ కరువు

- రెవెన్యూ అడంగల్ రికార్డుల్లో కనిపించని దేవుని పేరు - దేవాదయ శాఖ,రెవెన్యూ శాఖల నిర్లక్ష్యం వల్ల కబ్జాకు గురవుతున్న దేవుని మాన్యాలు


కబ్జాకు గురవుతున్న దేవుని మాన్యం

**కంబదూరు, మే 5,ప్రభాతవార్త:** రాజుల కాలంలో దేవుని పేరిట నిర్మించిన ఆలయాల దూప,దీప నైవేద్యాల కోరకు దేవున్ని యజమానిగా కనబరుస్తూ కొంత భూమిని కేటాయించడం అనేది సర్వ సాధారణం. అయితే క్రమ క్రమేణా అధికారుల నిర్లక్ష్యం వల్ల దేవుని మాన్యాలు కబ్జాకు గురవుతున్నాయి. కంబదూరు మండల కేంద్రంలోని మల్లేశ్వర స్వామి అలయ సమిపంలో వెలసిన పురాతన అంజనేయ స్వామి ఆలయ మాన్యాం కబ్జాకు గురవుతోందని ప్రజలు వాపోతున్నారు.దేవుని భూమిని దేవునికే చెందేవిధంగా చర్యలు తీసుకోవాలని పలు మార్లు రెవెన్యూ అధికారులను కోరినప్పటికి నిమ్మకు నీరెత్తినట్లు అధికారులు వ్యవహరిస్తూన్నారని భక్తులు అసహానం వ్యక్తం చేస్తున్నారు.ఆలయభూమి సర్వే నెంబర్ 328 అని చెబుతున్న రెవెన్యూ అధికారులు విస్థీర్ణం ఎంత అని చెప్పడంతో మౌనం వహిస్తున్నారు.ఇదంతా ఒక ఎత్తయితే రెవెన్యూ అడంగల్ రికార్డుల్లో దేవుని పేరు కనిపించకపోవడం అనుమానాలకు తావిస్తొంది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆలయ భూమిని వెలికితీసేందుకు చర్యలు తీసుకోవాలని భక్తులు విన్నవించు ఉంటున్నారు.

## విధుల్లో చేరిన ఎస్.ఐ. నాయకుల సన్మానం


ఎస్.ఐ.కు అభినందనలు తెలుపుతున్న మైనార్టీ ఖాసీంపీరా


ఎస్.ఐ.ని సన్మానిస్తున్న వైకాపా నాయకులు

**డి.హిరేహాళ్ మే 5 ప్రభాతవార్త :** డి.హిరేహాళ్ పోలీస్టేషన్ నూతన ఎస్.ఐ. జి.రంగుడుయాదవ్ శుక్రవారం విధులు చేపట్టారు. ఆయన ఆత్మకూరు పోలీస్టేషన్‌లో ఎస్.ఐ.గా విధులు నిర్వహిస్తూ బదిలీపై డి.హిరేహాళ్ పోలీస్టేషన్‌కు వచ్చారు. ఈ నేపథ్యంలో మండల వైకాపా నాయకులు డి.హిరేహాళ్ పోలీస్టేషన్ చేరుకుని సాంప్రాదాయంగా నూతన ఎస్.ఐ.ని సన్మానించారు. మా మండలంలోని ప్రజలు మృదు స్వభావం కలవారని అన్ని రాజకీయ పార్టీల వారు ఎలాంటి వివాదాలకు తావివ్వ కుండ ఎవరి కార్యక్రమాలు వారు చేసుకెళ్తెంటామని వారు వివరించారు. అనంతరం ఎస్.ఐ.కు అభినందనలు తెలిపారు. సన్మానించిన వారిలో వైకాపా మైనార్టీ నాయకుడు రహంతుల్లా, ఖాశీంపీర, వైకాపా నాయకులు ఉపసర్పంచు కరిడి మల్లికార్జున, వెంకటేశులు, వన్నూరుస్వామి, తిమ్మారెడ్డి, రవి ఉన్నారు.

## దళితుడిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి


మాట్లాడుతున్న బాధితులు

**శెట్టూరు, మే 5 ప్రభాత వార్త :** అనంతపురం ఉమ్మడి జిల్లాలో దళితులపై దాడులు, దౌర్జన్యాలు, మహిళలపై అఘాయిత్యాలు రోజురోజుకి పెచ్చురిల్లిపోతున్నాయి. వీటిని అరికట్టడంలో ప్రభుత్వ అధికారులు విఫలమవుతున్నారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం శెట్టూరు మండలం బొచ్చుపల్లి గ్రామ నివాసి అయిన హరిజన చిన్న వన్నూరుస్వామిపైన ఉద్దేశ పూర్వకంగా దౌర్జన్యంగా సమాజం సహించరాని బండ బూతులు మాట్లాడుతూ, కులంపేరుతో దూషించి అవమానపరిచి దాడి చేసి, తీవ్రంగా రక్తగాయపరిచిన శెట్టూరు మండల కైరేవు గ్రామ బోయ రంగస్వామిను కఠినంగాశిక్షించి సమాజంలో మరల ఇలాంటి సంఘటనలు జరగకుండా తగిన కఠిన చర్యలు తీసుకోవాలని, ఎంఆర్‌పిఎస్ అనంతపురం జిల్లా (సత్యసాయి పుట్టపర్తి) ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయులు టైగర్ వన్నూరుస్వామి మాదిగ, బొచ్చుపలి చిన్న, మిద్దె సుధాకర్, మారెప్ప, మండల అధ్యక్షులు చింతర్లపల్లి గౌరయ్య మాదిగ, మొదలగువారు ప్రభుత్వాసుపత్రి నుంచి డిశ్చార్జ్ అవుతూ వచ్చిన హరిజన చిన్న వన్నూరుస్వామిని పరామర్శించి, దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని పత్రిక ప్రకటనలో తెలియజేశారు.

## విద్యుత్ ఘాతంతో మహిళ మృతి


మృతి చెందిన మహిళ

**కంబదూరు,మే 5,ప్రభాత వార్త:** విద్యుత్ ఘాతంతో మహిళ మృతి చెందిన సంఘటన కంబదూరు మండల పరిధిలోని రాళ్ళపల్లి గ్రామంలో చోటుచేసుకొంది. రాళ్ళపల్లి గ్రామానికి చెందిన ఎరుకల తిమ్మక్క (60)అనే మహిళ వంట చెరుకు కోసం గ్రామ శివార్లలోకి వెళ్ళింది.గత రాత్రి కురిసిన వర్షానికి ఆ ప్రాతంలో విద్యుత్ తీగలు తెగి కింద పడ్డాయి చెట్ల పొదల్లో ఉన్న విద్యుత్ తీగలను గమనించని అమె వాటిని తాకడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.

## అందరి దృష్టి సిపిఐ(ఎం) వైపే

- అభివృద్ధే అజెండాగా సిపిఐ (ఎం) ప్రచారం
- అజెండాలో మహిళా సాధికారతకు పెద్దపీట


ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం



**చిలమత్తూరు, మే 5 ప్రభాతవార్త :** కర్నాటక బాగేపల్లి విధానసభ ఎన్నికల్లో పోటీలోవున్న సిపిఐ (ఎం) పార్టీ వైపు అన్ని వర్గాల ప్రజలు మొగ్గు చూపడం ఆ పార్టీకి కలిసొచ్చే అంశంగా మారింది. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి అజెండాగా కదులుతూ సిపిఐ (ఎం)పార్టీ అభ్యర్థి డాక్టర్ అనిల్‌కుమార్ అభివృద్ధి ప్రణాళిక ప్రకటించిన తరువాత అన్ని వర్గాల ప్రజలు అటువైపు మొగ్గు చూపడం గమనార్హం. ముఖ్యంగా మహిళలు ఇతర పార్టీల అభ్యర్థులు ఇచ్చే తాయిలాలకు ఆ పార్టీల వశం అయ్యేవారు కానీ ఈ సారి మహిళలు మహిళా సంఘాల పేరిట సాగుతున్న వడ్డీ వ్యాపారాన్ని రూపుమాపి కేరళ తరహాలో సొసైటీ ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో మహిళలు ఎక్కడ చూసినా ప్రచారంలో అధికంగా కనిపిస్తున్నారన్నారు. డాక్టర్ అనిల్‌కుమార్ సతీమణి డాక్టర్ మంజుళ ఇంటింటి ప్రచారం చేపట్టడంతో ఆమెకు మహిళలు బ్రహ్మారథం పడుతున్నారు. మరోవైపు ముస్లింమైనార్టీలు, దళితులు, విద్యార్థులు, యువత, రైతు కార్మికులు, ప్రజాసంఘాలు, మేధావులు డాక్టర్ అనిల్‌కుమార్‌కు మద్దతు తెలియచేస్తూ గ్రామాలో ప్రచారం నిర్వహిస్తున్నారు.

## వైభవంగా ఆంజనేయస్వామి రథోత్సవం


అలంకరణలో స్వామివారు


రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

**హిందూపురం టౌన్, మే 5 ప్రభాతవార్త :** హిందూపురం రూరల్ సంతేబిదనూరు గ్రామంలో వెలసిన పురాతన శ్రీఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం రథోత్సవం వైభవంగా జరిగింది. తొలుత స్వామివారికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి రథోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. రథోత్సవంలో భక్తులు వేలాది సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.

## రగ్బీ పోటీల్లో ఎన్ఎస్‌పిఆర్ విద్యార్థినిల ప్రతిభ


విద్యార్థినిలను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

**హిందూపురం, మే 5 ప్రభాతవార్త :** కర్నూల్‌లో జరిగిన రగ్బీ పోటీల్లో హిందూపురం ఎన్ఎస్‌పిఆర్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఉమ్మడి అనంతపురం జిల్లా, ప్రకాశం జిల్లాల మధ్య శుక్రవారం కర్నూల్‌లో జరిగిన ఈ పోటీల్లో ఉమ్మడి అనంతపురం జిల్లా జట్టు ప్రకాశం జిల్లా జట్టుపై విజయం సాధించింది. అనంత జిల్లా జట్టుకు ప్రాతినిథ్యం వహించి విజేతలుగా నిలిచిన వందన, హేమలతలను కళాశాల ప్రిన్సిపాల్ ప్రగతి, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ తిరుమలమ్మ, విజయలక్ష్మి, యశోదాదేవి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు ఆత్మహత్య


ఆత్మహత్య చేసుకున్న యువకుడు శ్రీనాథ్

**పుట్టపర్తిటౌన్, మే 05, ప్రభాతవార్త :** పట్టణ పరిధిలోని బీడుపల్లికి చెందిన శ్రీనాథ్(25) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు అందించిన వివరాల మేరకు బాడుపల్లికి చెందిన ఈ యువకుడు కియా పరిశ్రమలో పనిచేస్తున్నాడు. ఇతనికి యేడాది క్రితం వివాహమైంది. కుటుంబ కలహాలతో పట్టణంలోని గణేష్ సర్కిల్‌లో గల ఒక అపార్ట్‌మెంట్ నందు భార్య, భర్త కాపురం చేసుకుంటుండేవారు. అయితే భార్య కాపురానికి రాకపోవడంతో మనస్థాపానికి గురై శుక్రవారం ఫ్యాన్‌కు తాడుబిగించుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ కలహాలతోనే ఆత్మహత్య చేసుకున్నాడా? ఇంకా వేరే కారణాలు ఉన్నాయా? అన్నది తేలాల్సి ఉంది. పట్టణ సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజలతో మమేకమై విధులు నిర్వహించండి

### -జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

**బుక్కపట్నంరూరల్, మే 05, ప్రభాతవార్త**


స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న ఎస్‌పి ఎస్.వి.మాధవరెడ్డి

పోలీసులు విధి నిర్వహణలో ప్రజలతో మమేకమై శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్‌పి మాధవ రెడ్డి సూచించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్‌పి స్టేషన్‌లో పలు రికార్డులను పరిశీలించి కేసుల పురోగతిపై ఆరాతీశారు. అనంతరం ఎస్‌పి మాట్లాడుతూ, శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి సారించి కేసులను పరిష్కరించాలని, ఫ్యాక్షన్ గ్రామాలను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అనంతరం బస్టాండ్ సమీపంలోని పోలీసుల స్థలాన్ని పరిశీలించారు. ఇక్కడ గతంలో పోలీస్ క్వార్టర్స్ ఉండేదని, క్రమేణ శిథిలావస్థకు చేరుకోవడంతో క్వార్టర్స్‌ను తొలగించారు. పోలీస్ క్వార్టర్స్ దారిని పరిశీలించి ఈ స్థలాన్ని పోలీసుల సంక్షేమం కోసం వినియోగించుకోవాలని సూచించారు. ఎస్‌పి వెంట సిఐ జయనాయక్, ఎస్ఐ నరసింహుడు, ఎస్ఏ రమణ తితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక, మట్టి త్రవ్వకాల తరలింపుపై శిక్షలు కఠినతరం

### - తహశీల్దార్ బి.రాము

**గుంతకల్లు, మే 05 ప్రభాతవార్త**

పట్టణ, మండల ప్రాంతాలలో అక్రమంగా మట్టి త్రవ్వకాలు, ఇసుక తరలింపు విధానాలపై చట్టపరమైన భారీగా జరిమానాల విధింపుతో పాటు శిక్షలు కఠినతరంగా ఉంటాయని తహశీల్దార్ బి.రాము శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ఆదేశాల మేరకు గుంతకల్లు పట్టణ, మండల ప్రాంతాలలో అక్రమంగా మట్టి త్రవ్వకాలు, ఇసుక తరలింపుకు పాల్పడుతున్న తీరులో గతంలో అనేక వాహనాల సీజ్ చేస్తూ చట్టపరమైన కేసుల నమోదుతో పాటు ఆయా వాహన యాజమాన్యం నుండి భారీగా లక్షల రూపాయలను జరిమానాల విధింపు చర్యలు చేపట్టామన్నారు. కాని పలువురు ప్రభుత్వ నిభంధనలను అతిక్రమిస్తూ చట్ట వ్యతిరేకత తీరుగా మట్టి త్రవ్వకాలతో వాటిని వివిద వాహనాలలో తరలింపుగా అక్రమాలకు పాల్పడుతున్నట్లు సమాచారం అందిందన్నారు. వారి తీరు హేయంగా ఉందని, అటువంటి వారి పట్ల మరోమారుగా పట్టుబడితే వారి వాహనాల సీజ్ చేసి క్రిమినల్ కేసుల నమోదు, వాటి డ్రైవర్ల డ్రైవింగ్ లైసెన్లు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఈక్రమంలోనే ఆయా యాజమాన్యంకు గల వివిద లైసెన్స్‌లను రద్దు చేసేందుకు చట్టపరంగా వీలుందన్న సత్యాన్ని గుర్తించాలని తీవ్రంగా హెచ్చరించడమైందని, ఇలాంటి అక్రమ పద్ధతులను స్వస్థి పలకాలని ఆయన హితవు చెప్పారు. ఇదిలా ఉండగా వివిద ప్రాంతాలలో మట్టి త్రవ్వకాలు, రవాణా తదితర అక్రమాలకు పాల్పడుతున్న సమాచారంను ప్రతి ఒక్కరూ ఓ భాధ్యతగల పౌరులుగా తమ రెవెన్యూ కార్యాలయ అధికారులకు, విఆర్ఓ తదితర సిబ్బందికి సమాచారం అందించి సహకరించాలని, అక్రమాల పట్ల సమాచారం ఇచ్చిన వారి వారి వివరాలను గోప్యంగా ఉంచబడుతుందన్నారు.

## వైభవంగా ముగిసిన శ్రీ వాసవాంబ జయంతోత్సవముల వేడుకలు

- శ్రీవాసవాంబ ద్విషష్టి (62)వ విగ్రహ ప్రతిష్టా వార్షికోత్సవం
- నేత్రానందకరంగా వైభవ రీతిన శ్రీవాసవాంబ గ్రామోత్సవము


విశేష అలంకరణలో శ్రీవాసవాంబ మూలవరులు.


కుమారిపూజ నిర్వహణ దృశ్యం


శ్రీవాసవీ గాయత్రి హోమము పూర్ణాహుతి.

**గుంతకల్లు, మే 05 ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో శ్రీ వాసవాంబ జయంతి మహోత్సవముల పూజా కార్యక్రమాలు వైభవంగా ముగిశాయి. శుక్రవారం ఆలయంలో ఆర్యవైశ్య సంఘం పర్యవేక్షణలో ఆలయ అర్చక బృందం 6రోజుల పాటు నిర్వహించిన శ్రీవాసవాంబ జయంతిని పురస్కరించుకుని వివిద పూజలతో కూడిన పలు విశేష హోమముల కార్యక్రమాలను వైధిక పద్దతిన వైభవంగా నిర్వహించారు. ఈక్రమంలో శుక్రవారం 6వ (చివరి)రోజున శ్రీవాసవాంబ వారి విగ్రహ ప్రతిష్ట ద్విషష్టి (62)వ వార్షికోత్సవంను పురస్కరించుకుని ఆలయంలో సాంప్రదాయబద్ధంగా పలు పూజాధి కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఆలయంలో అర్చక బృందం ఆధ్వర్యంలో ఉదయం పట్టణంలోని ఆర్యవైశ్య కుటుంబాల మహిళలు సామూహికంగా శ్రీ వాసవాంబకు శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణము, లక్ష కుంకుమార్చనల పూజలను నిర్వహించారు. తదుపరి శ్రీ వాసవీ గాయత్రీ హోమమును వైధికంగా నిర్వహించి పూర్ణాహుతి గావించారు. అలాగే కుమారిపూజ, కలశోధ్వాసన, ఆలయ సంప్రోక్షణ, మహామంగళహారతి తదితర పూజాకార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. తదుపరి ఆర్యవైశ్య సంఘం శ్రేణులు ఊరి విందు కార్యక్రమంను చేపట్టారు. కాగా కల్లూరు వాస్తవ్యులు లక్ష్మీనారాయణ అను భక్తుడు తన తల్లి కోరిక మేరకు తయారు చేసిన అయోధ్య నమూనాను ప్రదర్శింపు కార్యక్రమంను నిర్వహించారు. సాయంత్రం శ్రీవాసవాంబ ఉత్సవ విగ్రహంను విశేష అలంకరణలో ప్రత్యేక వాహనంలో ఉపస్థితింపచేసి ప్రత్యేక పూజల నిర్వహణతో మంగళ వాయిద్యాల మేళవింపుగా పురవీధుల మీదుగా గ్రామోత్సవంను భక్తుల పాలిట నేత్రానందకరంగాను, అత్యంత వైభవ రీతిన చేపట్టగా అడుగడుగున ఆర్యవైశ్య భక్తజనులు శ్రీవాసవాంబను దర్శించుకుని తమతమ మ్రొక్కులను తీర్చుకున్నారు. గ్రామోత్సవం కార్యక్రమం రాత్రి దాదాపు 11గంటల వరకు సాగి దేవస్థానంకు చేరుకున్నారు. దీంతో శ్రీవాసవాంబ జయంతి మహోత్సవాల కార్యక్రమాలు ముగిశాయి.

## పండ్లతోటల పెంపకానికి ధరఖాస్తు చేసుకోండి- ఏపిఓ మంజుల

**నల్లచెరువు, మే 5, ప్రభాతవార్త: :** మండలంలో ఉన్నటువంటి ప్రజలకు, రైతులకు ఉపాధి హామీ పథకం క్రింద పండ్లతోటలు పెంపకానికి సన్న, చిన్నకారు రైతుల నుండి ధరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ఏపిఓ మంజుల సూచించారు. రైతులకు పలు రకాల పండ్ల మొక్కలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నదని మామిడి, మునగ, సపోటా, అల్లనేరేడు, దానిమ్మ వంటి 17 రకాల మొక్కలు పంపిణీ చేస్తామని తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులు పట్టాధారు పాసుబుక్కు, జాబ్‌కార్డు, ఆధార్‌కార్డు, బ్యాంక్ పాస్ బుక్, రెండు ఫోటోలు తీసుకొని కార్యాలయమునకు సంప్రదించాలని వారు తెలిపారు.

## నేడు ఎన్‌పికుంటలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

**నంబులపూలకుంట, మే 5, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం-1 నందు కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి ఆధ్వర్యంలో నేడు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఉదయం 7 గంటలకు నిర్వహించడం జరుగుతుంది. కావున మండల స్థాయి అధికారులు అందరూ ఈ కార్యక్రమానికి తమ శాఖయొక్క నివేధికలు 2019-20 నుండి 2021-22 వరకు 3 సంవత్సరాల ప్రగతి నివేధికలతో పాటు హాజరు కావలెను. గ్రామ సచివాలయ సిబ్బంది వారు అన్ని రకముల స్కీమ్స్ యొక్క లబ్దిదారుల జాభితాతో పాటు హాజరు కావలెను. గ్రామ సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా యూనిఫామ్ ధరించి హాజరు కావాలెనని మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి ఒక ప్రకటన విడుదల చేయడం జరిగింది.

## నల్లగంగమ్మ, ఎల్లమ్మ జాతర మహోత్సవంలో పాల్గొన్న పూలశ్రీనివాసరెడ్డి


అమ్మవారిని దర్శించుకుంటున్న పూల శ్రీనివాసరెడ్డి

**నంబుల పూలకుంట, మే 5, ప్రభాతవార్త:** మండల కేంద్రం నందు జరిగిన నల్లగంగమ్మ, ఎల్లమ్మ జాతర మహోత్సవానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సిఈసి సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి అమ్మవారి కి భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలు తీసుకోవ డం జరిగింది. పూల శ్రీనివాస్‌రెడ్డితో పాటు స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.

## గంగమ్మ తల్లి జాతరకు విరాళం


అమ్మవారికి ఆలయానికి దర్శించుకొని విరాళం ప్రకటించిన బాబ్‌జాన్

**నంబులపూలకుంట, మే 5, ప్రభాతవార్త:** మండలంలో వెలసిన నల్లగంగమ్మ తల్లి జాతర వేడుకలకు స్థానిక బీజేపిపార్టీ జిల్లా జనర్ల సెక్రటరీ బాబ్‌జాన్ పాల్గొని అమ్మవారిని దర్శించుకోని తీర్థప్రసాదాలు తీసుకోవడం జరిగింది. అనంతరం అమ్మవారి ఆలయానికి రూ. 12వేల రూపాయలు విరాళం అందజేసి భక్తిశ్రద్దలతో భక్తులు నిర్వహించి నటువంటి తిరిగింపు కార్యక్రమంలో పెద్దలు సన్మానించడం జరిగింది.

## రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తున్నాం

**మొదటిపేజి తరువాయి...** కాలేజీ విస్తరణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి. కోవిడ్ సమయంలో ప్రైవేటు ఆసుపత్రుల కంటే ప్రభుత్వాసుపత్రులపైనే జనాలు ఆధారపడ్డారు. ప్రభుత్వాసుపత్రులకు క్రమం తప్పకుండా రద్దీ పెరుగుతోంది. అందుకు తగ్గట్టు వసతులు పెంచాలి. ప్రభుత్వాసుపత్రిలో రోజు వారి ఖర్చులకు ఇబ్బందులు లేకుండా చూడాలి.

### వైద్యసేవలు మెరుగు పర్చడంలో ప్రభుత్వం నిమగ్నం - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

కోవిడ్ తరువాత వైద్య సేవలు మెరుగుపరిచే కార్యక్రమంలో ప్రభుత్వం నిమగ్నమైంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలను పటిష్టం చేయడం జరిగింది. జిల్లాలోని ఇతర పట్టణాల్లో 30పడకల ఆసుపత్రులను 50 పడకలకు పెంచడం, 50 పడకలను 100కు పెంచడం వల్ల రానున్న రోజుల్లో జిల్లా సర్వజన ఆసుపత్రిపై ఒత్తిడి తగ్గుతుందని అంచనా వేస్తున్నాం. ఫ్యామిలీ డాక్టర్ విధానంతో ఉచిత, నాణ్యమైన వైద్యసేవలు గ్రామాల్లోనే అందుతున్నాయి. ఈ కార్యక్రమంలో జెడ్‌పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎంపిఎంఎస్‌ఐడిసి రాష్ట్ర డైరెక్టర్ మురళీధర్‌రెడ్డి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డిఎం ఇ సత్యవరప్రసాద్, సూపరింటెండెంట్ రఘునందన్, డిఎంహెచ్ఒ వీరబ్బాయి, ఆర్డీఒ మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పు పేదల విజయం

**మొదటిపేజి తరువాయి...** మేలు చేయాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని, అందులో భాగంగానే ఏ సీజన్‌లో పంట నష్టపోయిన అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ఆ సీజన్‌లోనే సాయం అందిస్తూ రైతు బాంధవుడిగా నిలుస్తున్నారన్నారు. రైతులకు తన పాలనలో ద్రోహం చేసిన చంద్రబాబుకు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని ఆమె సూచించారు. అంతేకాకుండా తాము అధికారంలోకి వస్తే అది చేస్తాం.. ఇది చేస్తామని చంద్రబాబు, నారా లోకేష్ చెబుతున్నారని, మీరు వచ్చే దాకా అవసరం లేదని, నేడు అధికారంలో ఉన్న మేము ప్రజలకు అవసరమైన అన్ని చేస్తున్నామని స్పష్టం చేశారు. అదే విధంగా చంద్రబాబు, నారా లోకేష్‌లు అధికారంలోకి వస్తే అంతు చూస్తామంటున్నారని, రౌడీ ఇజం చేస్తామంటే తోకలు కత్తిరిస్తామని ఆమె హెచ్చరించారు. కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్‌తోపాటు రాష్ట్ర ఉర్దు అకాడమీ చైర్మన్ నదీమ్ అహ్మద్‌తోపాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

## తాడిపత్రిలో జెసి ప్రభాకర్‌రెడ్డి రూటే వేరు

**మొదటిపేజి తరువాయి...** పార్టీలో ఇతరులను ప్రోత్సహించిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఈ విధంగా జెసి ప్రభాకర్‌రెడ్డి వ్యవహరించిన తీరు, ఇప్పటికీ వ్యవహరిస్తున్న తీరు టీడీపీలో కిందిస్థాయి నాయకుల్లో అసంతృప్తులు ఉన్నాయి. చివరకు పాత్రికేయులపైన కూడా నోటి దురుసుతో వ్యవహరిస్తు వస్తున్నారు. తాడిపత్రి పట్టణంలో ఉన్న వివిధ పత్రికల పాత్రికేయులు, వివిధ ఛానెళ్ల విలేకర్లు కూడా మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి మాట తీరుపై అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో ఏ నియోజకవర్గం ఎమ్మెల్యే కానీ, ఏ నియోజకవర్గం నేతకానీ తరచూ అనంతపురం మీడియా ప్రతినిధులను, జిల్లా కేంద్రం మీడియా ప్రతినిధులను న్యూస్ కవరేజ్ కోసం పిలుస్తున్న సంఘటనలు చాలా తక్కువ. అయితే తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి మాత్రం పలు సందర్భాల్లో అనంతపురం మీడియా ప్రతినిదులను తాడిపత్రికి న్యూస్ కవరేజ్ కోసం పిలుపించుకుంటుంటారు. తాడిపత్రి విలేకర్లు సరిగా న్యూస్ కవర్ చేయరన్నదే జెసి అభిప్రాయం కాబోలు. ఇదే సమయంలో తరచూ జెసి ప్రభాకర్‌రెడ్డి జిల్లా కేంద్రానికి వచ్చి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేస్తుంటారు. అనంతపురం జిల్లా కేంద్రంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేయడం, అనంతపురం మీడియాను తాడిపత్రికి రప్పించుకోవడం అన్నది తప్పు లేదు కానీ, మీడియా ప్రతినిధులపై తరచూ నోటి దురుసుతో మాట్లాడుతుండటం విమర్శలకు తావిస్తోంది. టిడిపి అధికారంలో ఉన్నపు ఏడు ఎమ్మెల్యే హోదాలో జెసి ప్రభాకర్‌రెడ్డి అనంతపురంలో ఓ పత్రికా కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి వైసీపీ ముఖ్య నేతనే రేయ్ అంటూ సంబోదిస్తూ, రేయ్ అని ఆయన పేరును సంబోదిస్తూ నోటి దురుసుతో ఇష్టానుసారం జెసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడిన తీరు అప్పట్లో సోషల్ మీడియాలో చర్చనీయాంశమైంది. ప్రజా స్వామ్య పద్దతిలో ఎవరైనా నిరసన వ్యక్తం చేయవచ్చు కానీ నోటి దురుసుతో అప్పట్లో జెసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడిన తీరు విమర్శలకు తావిచ్చింది. ఆ కారణం వల్లే వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత జెసి సోదరుల ఆర్థిక మూలాలను దెబ్బతీసే విధంగా వైసీపీ ప్రభుత్వం యత్నించినట్లు బలంగా విమర్శలు ఉన్నాయి. ఎమ్మెల్యేగా వైసీపీ తరుపున పెద్దారెడ్డి గెలిచిన తర్వాత తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డిపై ఆయన వర్గీయులపై కేసులు ఎక్కువయ్యాయని, కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి తన వ్యవహార శైలి, నోటి దురుసు తగ్గించుకుంటారని ఆశిద్దాం. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు కూడా జోక్యం చేసుకుని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి వ్యవహార శైలిలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

**మొదటిపేజి తరువాయి...** బురదజల్లుతున్నారని మండిపడ్డారు, 140 కోట్లు విలువ చేసే భూమిని 2 కోట్లుకే ఇచ్చారని,బినామీ సంస్థను అడ్డుపెట్టుకుని భూములను కొట్టేయాలని చూసింది పరిటాల కుటుంబానిదేన్నారు.మీ ప్రభుత్వం అధికారంలో ఉన్నంత వరకు ఫ్యాక్టరీ రాలేదు.ఇప్పడు ప్రకాష్‌రెడ్డి వల్ల ఫ్యాక్టరీ పోయిందని తప్పుడు మాటలు మాట్లాడి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మీద బురదజల్లాలని చూస్తే ప్రజలు నిన్ను తరమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు.తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఏరోజు తప్పు చేయడని తెలిపారు.పథకాలన్నీ కొనసాగాలన్న,వాలంటీర్ల వ్యవస్థ ఉండాలన్న,వర్షాలు కురవాలన్న,నియోజవర్గంలో మూడు రిజర్వాయర్లు, 25 వేలు ఇండ్లు పూర్తి కావాలంటే వచ్చే ఎన్నికల్లో జగనన్నను మరోమారు ముఖ్యమంత్రిగా గెలుపించు కోవాలని మహిళలకు పిలుపునిచ్చారు.మండల ప్రజల తాగునీరు సమస్యలను తీర్చుటకు పీఏబీఆర్ నుంచి కొత్తగా పైపులైను తీసుకొచ్చేందుకు రూ,54 కోట్లు మంజూరు చేయించామన్నారు.అందులో 39 కోట్లతో రూరల్ మండలం పాపంపేట వరకు పైపులైను పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.ఆత్మకూరు మండల ప్రజలకు మీ బిడ్డగా చెబుతున్నా తోపుదుర్తి కుటుంబం రాజకీయాల్లో ఉన్నంత వరకూ కష్టం మీ కాంపౌండ్ తాకకుండా కాపాడుకునే బాధ్యత నాదని మండల ప్రజలకు ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.మండలంలోని 679 స్వయం సహాయక సంఘాల్లోని 6579 మంది అక్కచెల్లమ్మలకు మంజూరైనా రూ,4.48 కోట్ల ఆసరాకు సంబందించిన మెగా చెక్కును మహిళలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో యంపిపి హేమలత,వైఎస్ యంపిపి నీలిమ,సర్పంచ్ వరలక్ష్మి,ఆత్మకూరు ఉప సర్పంచ్ ఎస్,చంద్రకళ,మండల రైతు సంఘం అధ్యక్షులు లక్ష్మినారాయణరెడ్డి,వైఎస్ఆర్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, వాసుదేవరెడ్డి,ఫణీరెడ్డి,అతికిరెడ్డి,గూలి కొండారెడ్డి,కన్వీనర్లు, సర్పంచులు, డైరెక్టర్లు ,మహిళ సంఘ సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## లోకాస్ యాప్ సేవలపై అవగాహన సదస్సు

**నల్లచెరువు, మే 5, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం నందు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మండలంలోని మహిళా సంఘాలకు విఓఏలకి, సిసిలకు, ఏపియం రమణమ్మ శుక్రవారం అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఏపియం రవణమ్మ మాట్లాడుతూ ఎన్ఆర్ఎల్‌ఎం క్రింద మహిళా సంఘాల ప్రజల సంక్షేమ, పనుల అట్టడుగు వర్గాల వారి ప్రజల దగ్గరకు వెళ్లేందుకు 3 రోజుల పాటు వివోఏలకి అవగాహన శిక్షణా తరగతులు ఇచ్చుటకు లోకాస్ యాప్ ద్వారా సిబ్బందికి తెలియజేశారు.


శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏంపియం రమణమ్మ

# సర్వజన ఆసుపత్రిలో వెయ్యి పడకలు ఏర్పాటు చేయండి

## - సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి నిధులు విడుదల చేయండి
## - రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన సిపిఐ నాయకులు

అనంతపురం, మే 5 ప్రభాతవార్త బ్యూరో

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వెయ్యి పడకలు ఏర్పాటు చేయాలని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన నిధులు విడుదల చేయాలని సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిశీలనకు వచ్చిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజినికి సీపిఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ.. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మంచాలు కరువై ఒక బెడ్డు మీద ఇద్దరు గర్భిణీ స్త్రీలను పడుకో బెడుతున్నారని ఆరోపించారు. అనంతపురం, పుట్టపర్తి జిల్లాల్లో సుమారు 40 లక్షల మంది ప్రజలు ఉన్నారని అందులో రోజుకు వేల మంది రోగులు ప్రతి రోజు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వస్తున్నారన్నారు. అయితే ఆసుపత్రిలో కేవలం 5 వందల పడకలు మాత్రమే ఉ న్నాయని వాటి ని వెయ్యికి పెంచాల్సి న అవసరం ఉందన్నారు. అంతేకాకుండా లక్షల రూపా యలు ప్రజాధనాన్ని ఖర్చు చేసి అధునాథనమైన ఆరోగ్య పరికరాలను కొనుగో లు చేసి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ నిరుప యోగంగా ఉన్నాయని అసహ నం వ్యక్తం చేశారు. ఈ నేపథ్య ంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మం త్రి విడుదల రజని సానుకూలం గా స్పందించారు. జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ సర్వజన ఆసు ప త్రి, సూపర్ స్పెషాలిటీ ఆసు పత్రిను అన్ని విధాలా అభివృద్ధి చేసి రోగులకు మెరుగైన వైద ్యం అంది ంచేలా చర్యలు తీసుకు ంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యద ర్శిలు రమణ, అల్లీపీరా, జిల్లా కార్యవర్గ సభ్యుడు లింగమయ్య, నాయకులు చాంద్ బాషా, ఎల్లుట్ల నారాయణ స్వామి, ప్రసా ద్, మున్నా, నాగన్న, గాదిలింగ, రాజు, రవి, కుర్నిద, జానకి, కుళ్లాయమ్మ, యశోదమ్మ తదితరులు పాల్గొన్నారు.


విడుదల రజనితో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

# బుద్ధుని మార్గమే ప్రపంచానికి శరణ్యం

అనంతపురం, మే 5 ప్రభాతవార్త బ్యూరో

బుద్ధ విహార్ ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో నేడు బుద్ధ పూర్ణిమ సం దర్భంగా అనంతపురం హౌసింగ్ బోర్డు కాలని బుద్ధ విహార్ పార్క్‌లో బుద్ధపూర్ణిమ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత పార్కునందున్న బు ద్ధ ప్రతిమకు పూలతో అలంకరించి, అధ్యక్షులు డి.కృష్ణమూర్తి కమిటీ పుల్ల న్న, రామాంజి నేయులు, మిద్దెర వీంద్ర,చే జ్ఞాన దీపాలు వెలిగించగా, బుద్ధి స్ట్ బాలకొండన్న త్రిరత్నాలు, పంచశీల పఠనంతో బుద్ధ పూర్ణిమ వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. బుద్ధు డు జనన ం, తన జీవితంలో ఇల్లువదిలి వెళ్లినరోజు, జ్ఞానోదయం కల్గినరోజు, మహాపరి నిర్వాహణ చెందినది శుద్ధ వైశాఖ పౌర్ణమి రోజునే కావడం విశేషం. మనిషి ఏమి చేయకూడదో, ఎలా సంఘంలో జీవించాలో తెలిపేదే బౌద్ధం అని, ఈనాడు ప్రపంచం అనేక రకాలుగా స్వార్థం అశాంతి, దురాశ, రుగ్మత లతో బాధపడుతున్న కారణాలు మనిషి అజ్ఞానంలో కూరుకుని పోవడం చూస్తున్నా ము. వీటికి దూరంగా, వీటన్నిం టి పరిష్కార మార్గమే బౌద్ధం అని వక్తలు తెలిపారు. చివరిగా బౌద్ధ ధ్యానగురువు డా. శివసాయి ప్రసాద్‌చే సామూహిక ధ్యానం నిర్వహిం చారు. ఈ కార్యక్రమం లో కమిటీ నాయకులు విశ్రాంత తహశీల్దారు ఎస్పీ పుల్లన్న, ఎం ఎస్ రామాంజినేయులు, బుద్ధిస్ట్ నాగప్ప, ఆనందరాజు, సాకే తిరుపాల్, గుత్తి రమేష్, టూరి జం గైడ్, స్థానికులు పాల్గొన్నా రు. ప్రధాన కార్దయర్శి మిద్దె రవీంద్ర వందన సమర్పణ గావించి, అందరికీ స్వీట్లు పంచి ఘనంగా వేడుకలు నిర్వహించారు.


బుద్ధపూర్ణిమ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో మల్లయోధులకు సంఘీభావం

ఎస్కేయూ,మే 5,ప్రభాతవార్త: దేశానికి పేరు ప్రతిష్టలు తెచ్చి పెట్టేందుకు అంతర్జాతీయ వేదిక లపై పోరాడిన మహిళ రెజ్లర్లపై అర్థరాత్రి సమయంలో డిల్లి పోలీ సులు దాడికి దిగారు. ఈ సందర్భ ంగా ఐసా రాష్ట్ర అధ్యక్షులు వేమన మరియు ఐసా అనంతపురం జిల్లా నాయకులు మంజునాథ్ మాట్లాడు తూ,దీనిని అల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ పూర్తిగా ఖండిస్తుందని అదేవిధంగా లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపీ బ్రిజె భూషన్ చరన్ సింగ్‌ను అరుస్టు చేయాలని డిమాండ్ చేస్తూ,ఆందోళన చేస్తున్న ప్రాంగనం వద్ద అర్ధ రాత్రి భయానక వాతవరణం సృష్టించారు. పోలీసుల దాడిలో రెజ్లర్లు దుష్యంత్ తల పగిలింది.మరో రెజ్లర్ల రాకేష్ యాదవ్‌కు తీవ్రంగా గాయాలయ్యాయి.మన దేశం అడవాళ్లకు మర్యాద ఇస్తుంది అనుకున్నా..బేటి బచావో,బేటి పడావో లాంటి స్లోగన్లు ఇచ్చిన ప్రధానికి,ఇదే దేశానికి మెడల్స్ తెచ్చిన ఆడపిల్లల ఘెష పట్టడంలేదు.2014లో గ్యాస్ సిలెండర్ రేటు యాభై రూపాయలు పెంచినందుకు రోడెక్కిన అప్పటి సీరియల్ నటిమణి స్మృతీ ఇరానికి ఇచ్చిన కవరేజ్ మెడలక్స్ తెచ్చిన మన మహిళా రెజ్లర్లకు మీడియా కవరేజ్ ఇవ్వకపోవడం బాధాకరం.ఈ కార్యక్రమంలో యూనివర్సి టి నాయకులు కృష్ణ,రాజు,వంశీ,అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న దృశ్యం

## విశ్వకర్మ జాతి గర్వించ దగ్గ వ్యక్తి
### - జ్ఞాని జైల్‌సింగ్ జయంతి వేడుకల్లో రంగాచారి

అనంతపురం టౌన్, మే 5 ప్రభాతవార్త

పంజాబ్ రాష్ట్రంలో సాధారణ వడ్రంగి కుటుంబంలో జన్మించి అసాధారణ ప్రతిభతో దేశ రాష్ట్రపతిగా జ్ఞాని జైల్‌సింగ్ పని చేయడం విశ్వకర్మ జాతి గర్వించ దగ్గ విషయమని రాష్ట్ర పంచవృ త్తుల సంక్షేమ సంఘం గౌరవ సలహాదారులు కుర్లపల్లి రంగాచా రి పేర్కొన్నారు. శుక్రవారం కార్యాలయంలో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు భాస్కర్‌బాబు ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి జ్ఞాని జైల్‌సింగ్ జయంతి సంద ర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగాచారి హాజరై మాట్లాడారు. ఒక సాధార ణ వడ్రంగి కుటుంబంలో పుట్టిన జ్ఞాని జైల్‌సింగ్ దేశ రాష్ట్రపతిగా ఎదగడం విశ్వకర్మ జాతికే గర్వకారణమన్నారు. కృషి ఉంటే మనుషులు రుషుల వుతారనడానికి జ్ఞాని జైల్‌సింగ్ నిలువెత్తు నిదర్శనమన్నారు. ఆయ నను స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్లాల్సి న అవసరం ఎంతైనా ఉందని సూచిం చారు. కార్యక్రమంలో శోభన, కిష్ట తదితరులు పాల్గొన్నారు.


జ్ఞాని జైల్‌సింగ్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## 14న ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు

అనంతపురం, మే 5 ప్రభాతవార్త బ్యూరో

విశ్వవిఖ్యాత నట సార్వభౌములు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రాముడి శత జయంతి ఉత్సవాలను ఈ నెల 14న అనంతపురం నగరంలోని కమ్మభవన్‌లో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ అనంతపురం పార్లమెంట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాలవ శ్రీనివాసులు, జి.శ్రీధర్‌చౌదరి ప్రకటించారు. జిల్లా పార్టీ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్ర మంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతోపాటు నందమూరి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సినీ, రాజకీయ రంగాల్లో మకుటం లేని మహారాజులా దశాబ్దాలపాటు కోట్లాది మందిని ప్రభావితం చేసిన మహనీ యులు ఎన్టీఆర్ అని వారు కొనియాడారు. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లో నే అధికార పీఠాన్ని అధిష్టించడంతో పాటు పాలనలో, సమాజంలో అనేక విప్లవాత్మక మార్పులకు ఎన్టీఆర్ బాధ్యులయ్యారన్నారు. బడుగు, బలహీన వర్గాలకు రాజకీయాల్లో పెద్ద పీట వేసిన ఆ మహనీయుని శతజయంతిని వేడుకగా జరుపుకుందామన్నారు. ఈ నెల 14న ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని వారు తెలిపారు.

## నేడు మోడల్ ఎంసెట్ పరీక్ష

అనంతపురం న్యూటౌన్, మే 5 ప్రభాతవార్త

ఈ నెల 6వ తేదిన అనంతపూర్ నగరంలోని పివికెకె ఇంజినీరింగ్ కళాశా లలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు మోడల్ ఎంసెట్ పరీక్ష నిర్వహించబోతున్నాము. కావున ఎంసెట్ పరీక్ష రాసే విద్యార్థులందరూ అవ గాహన, అనుభవం కోసం, ఈ మోడల్ ఎంసెట్ పరీక్షకు హాజరై మోడ ల్ ఎంసెట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా కోరుతున్నాం. ఈ సంద ర్భంగా అనంతపురం నగరంలోని నీలం రాజశేఖర్‌రెడ్డి భవనంలో శుక్రవారం విలేకరుల సమావేశ: ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భ ంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు ఇ.కుళ్లాయిస్వామి, జి.చిరంజీవి మా ట్లాడుతూ.. విద్యార్థులకు ఎంసెట్ పరీక్షలు వ్రాసి ఎందుకు అనుభవం రావా లని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితిగా మోడల్ ఎంసెట్ పరీక్షలు రాష్ట్ర వ్యాప్త ంగా నిర్వహిస్తున్నాం. అందులో భాగంగా అనంతపురం జిల్లా సమితిగా పరీ క్షలు నిర్వహించుకుంటున్నాం. కావున విద్యార్థులు అందరూ తప్పకుండా మోడల్ ఎంసెట్ పరీక్షను వ్రాయాలని ప్రతి ఒక్కరికీ విజ్ఞప్తి చేస్తున్నాం. అదే విధంగా మోడల్ పరీక్షలు రాయడం వల్ల విద్యార్థులకు భయం పోతుంది. ఎంసెట్ పరీక్షలు రాసి మంచిర్యాంకు సాధించేందుకు అవకాశం ఉంటుందని తెలియ జేశ్యారు. పరీక్షలు రాసే విద్యార్థులు ఎవరైనా 837478585, 9014717 724 ఈ నెంబర్లకు ఫోన్ చేసి తెలుపవలసిందిగా కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి రమణయ్య ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉమామహేష్, సహాయ కార్యదర్శిలు వంశీకృష్ణ, మనోజ్, నాయకులు సమీర్, రారాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంపు పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్

అనంతపురం న్యూటౌన్, మే 5 ప్రభాతవార్త

సంచాలకులు, పౌర గ్రంథా లయ శాఖ, మంగళగిరి వారి ఉత్త ర్వుల మేరకు అధ్యక్ష, కార్యదర్శిల వారి అధ్యఓతన అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధీనం లో పనిచేస్తున్న గ్రంథాలయాలు 8-05-2023వ తేది నుంచి 11- 06-2023 వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహించుచున్న సందర్భంగా వాటికి సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఈ రోజు ఉదయం కలెక్టర్ చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎల్.ఎం.ఉమమోహన్‌రెడ్డి, కార్యదర్శి పి.రమ, ఉపగ్రం థాలయ అధికారిని వి.సుబ్బరత్నమ్మ పాల్గొన్నారు. అధ్యక్షులు 8న ప్రారంభ కార్యక్రమానికి రావాలని కలెక్టర్‌ని ఆహ్వానించారు.


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

## నేటితో ముగియనున్న టిటిసి దరఖాస్తు గడువు

అనంతపురం న్యూటౌన్, మే 5 ప్రభాతవార్త

ఈ నెల ఒకటి నుంచి జూన్ 11 వరకు జరుగు టిటిసి 42రోజుల కోర్సు కు ఈ నెల 6వ తేది సాయంత్రం ఐదు గంటలలోపు దరఖాస్తు చేసుకోవాలని, పరీక్షల సంచాలకులు డి.దేవానందరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తరువాత ఎటువంటి గడువు పొడిగింపు తేదీ పొడిగించినట్టు ఫేక్ వార్తలను వ్యాప్తి చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, కావున ఈ కోర్సు కు గడువులోపు దరఖాస్తు చేసుకుని కోర్సు కేంద్రం ఎంపిక చేసుకున్న జిల్లా విద్యాశాఖాధికారి వారి కార్యాలయంలో దరఖాస్తు అప్లికేషన్ సబ్మిట్ చేసి తరగతులకు హాజరు కావాలని కోరారు.

## పదోన్నతుల అనంతరం బదిలీలు చేపట్టాలి

అనంతపురం న్యూటౌన్, మే 5 ప్రభాతవార్త

విజయవాడ సమగ్ర శిక్ష కార్యా లయంలో జరిగిన ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశ ంలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకి నవ్యాంధ్ర టీచ ర్స్ అసోషియేషన్ అధ్యక్ష, ప్రధా న కార్యదర్శిలు మాగంటి శ్రీనివా సరావు మాట్లాడుతూ.. పదోన్న తుల ప్రక్రియ పట్టి ఆ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత బదిలీలు 117 జీవో రద్దు చేసి మూడు నాలుగు ఐదు తరగతులు బోధిస్తున్న ఉపాధ్యా యులకు వెంటనే పదోన్నతి పాఠశాల సహాయకులుగా కల్పించాలన్నారు. శ్రీ హై స్కూల్‌లో గ్రేటు ప్రధాన ఉపాధ్యాయులు పోస్టు, వ్యాయామ పాఠశాల సహాయకులను కేటాయించాలని చెప్పారు. అంగవైకల్యం ఉపాధ్యాయులకు 70 శాతం పైన ఉన్న వారిని మాత్రమే ప్రాధాన్యత కేటగిరి బదిలీలకు అను మతించాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు ఒక క్యాడర్‌లో ఒకసారి మా త్రమే హెచ్‌ఆర్ఏ క్యాటగిరిలలో కేటగిరి 1లో పని చేసేలా చూడాలన్నారు.


బొత్స సత్యనారాయణతో మాట్లాడుతున్న దృశ్యం

## ఇఓఆర్డి శివనారాయణరెడ్డి బదిలీ

శింగనమల, మే 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఈఓ ఆర్డిగా విధులు నిర్వహిస్తున్న శివనారాయణరెడ్డి బదిలీ అయినట్లు ఎంపిడిఓ నిర్మలాకుమారి తెలిపారు. శుక్రవారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ఈఓఆర్డిగా విధులు నిర్వహిస్తున్న శివనారాయణరెడ్డి పదోన్నతిపై డివిజనల్ లెవెల్ పంచాయితీ అధికారిగా పెనుకొండకు బదిలీ అయ్యారని ఆమె పేర్కొన్నారు.


ఇఓఆర్డి శివ నారాయణరెడ్డి

## కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు వాయిదా
### - సిహెచ్‌సి సూపరింటెండెంట్ డాక్టర్ రమణానాయక్

శింగనమల, మే 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో గత ఆరు నెలలో 201 కుటుంబ నియ ంత్రణ ఆపరేషన్లు జరిగా యని, సిహెచ్‌సి సూపరిం టెండెంట్ జనరల్ డాక్టర్ రమణా నాయక్ తెలిపా రు. కనుక మే నెల, జూన్ నెల 15వ తేది వరకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయడం లేదని ఆపరేషన్ థియేటర్ కలుషితం కాబడినది కావున 45 రోజులు ఆపరేషన్ గదులను శుభ్ర పరిచి ఆపరేషన్ చేసిన తర్వాత గాయం, చీము పట్టకుండా తొందరగా మాని రోగి సురక్షితంగా ఇంటికి వెళ్లాలి కావున 45 రోజులపాటు కుటుంబ నియ ంత్రణ ఆపరేషన్లు వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ ఈ విషయా లను గ్రహించి తమకు సహకరించాలని తెలిపారు. తిరిగి జూన్ 15 నుంచి యదావిధిగా ఆపరేషన్లు జరుగునని ఆయన తెలిపారు.


డాక్టర్ రమణానాయక్

## నేత్రదానం

అనంతపురం అర్బన్, మే 5 ప్రభాతవార్త

శుక్రవారం స్థానిక నేషనల్ హైవేలోని విఆర్ఎల్ గోడౌన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పయ్యావుల శ్రీనివాసులు నాయు డు (44) అక్కడి కక్కడే మృతి చెందారు. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులు నేత్రదానానికి ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీలో ఎల్వీ ప్రసాద్ ఐ ఆసుపత్రి ఐ బ్యాంకు ప్రతినిధి ప్రదీప్ కళ్ళను సేకరించి ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంకుకు పంపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


నేత్ర దానం చేస్తున్న దృశ్యం

# ప్రభుత్వ బీమా వందశాతం ఎన్రోల్ చేయాలి - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, మే 5 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం అందించే బీమా పథకాల్లో లక్ష్యం మేరకు వంద శాతం ఎన్రోల్‌చేయాలని బ్యాంకర్లను జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. శుక్ర వారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో కేంద్ర ప్రభుత్వం అంది ంచే బీమా పథకాలపై బ్యాంకర్లు, సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షిం చా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వున్న 619 గ్రామ పం చాయతీల్లో ప్రతి ఒక్కరికి సంతృప్త స్థాయిలో లబ్ది కల్పించేలా క్యాంపులు నిర్వహించాలని బ్యాంకర్లను ఆదేశించారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యో జన, జీవన్‌జ్యోతి బీమా యోజన పథకాల ద్వారా ప్రతి ఒక్కరినీ ఆ పథకాల్లో చేర్పించాలన్నారు. తద్వారా ఏ ఒక్కరికి ఎటువంటి ఆపద కలిగినా ఈ స్కీము ల ద్వారా అందే లబ్ది చేకూరేలా చర్యలు చేపట్టాలని డిఆర్‌డిఎ, మెప్మా, డ్వామా పిడిలు, జెడ్‌పిసిఇ, లేబర్ జెడి అగ్రికల్చర్, బ్యాంకు అధికా రులకు సూచించారు. బ్యాంకర్లు నిర్వహించే క్యాంపులకు సంబంధిత తహశీ ల్దార్లు, ఎంపిడిఓలు వెళ్లి ఏ మేరకు ఎ న్రోల్ కాబడుతున్నారో పరిశీలిం చాలన్నారు. మే నెల షెడ్యూల్‌ను తయారు చేసి ఏ రోజుకు ఆ రోజు ఎన్రోల్మె ంట్ వివరాలు తనకు అందించాలని ఎల్‌జిఎంలకు సూచించారు. ఉపాధి కూలీలకు ఈ పథకం కవర్ అయ్యేలా చూడాలన్నారు. ఎల్‌జిఎం నాగరాజారెడ్డి మాటా ్లడుతూ జిల్లాకు ప్రధానమంత్రి సురక్షబీమా యోజనకింద 1,20, 764 మంది ని జీవనజ్యోతి బీమా యోజన కింద 68,940 మందిని ఎ న్రోల్ చేసేలా లక్ష్యాన్ని కేటాయించారన్నారు. జీవనజ్యోతి బీమా యోజన కింద 18 నుండి 50 సంవత్సరాల వరకు బ్యాంకు ఖాతా కలిగిన అందరూ అర్హులన్నారు. ప్రతి ఏటా ఆటో డెబిట్ ద్వారా ప్రీమియం మొత్తం బ్యాంకు ఖాతా నుండి చెల్లింపబడనున్నారు. బీమా ప్రారంభం తేదీ జూన్ 1 నుండి 31వతేదీ వరకు అందుబాటులో వుంటుందని దీనికి ప్రీమియం మొత్తం 436 రూపాయలు ఖాతాదారులు అకౌంట్ నుండి డైరెక్ట్‌గా ఆటో డెబిట్ ద్వారా భారత ప్రభుత్వ బీమా కంపెనీలకు చెల్లించబ డుతాయన్నారు. ప్రధానమంత్రి బీమా యోజన 18 నుండి 70 సంవత్సరాల వరకు బ్యాంకు ఖాతా కలిగిన అందరూ అర్హులన్నారు. ఇందులో సంవత్సరానికి ప్రీమియం 20 రూపాయలు మాత్రమేనని ప్రీమియం మొత్తం ఖాతాదారుని అకౌంట్ నుండి డైరెక్ట్‌గా ఆటో డెబిట్ ద్వారా చెల్లించబ డుతాయన్నారు. బీమా దారునికి ప్రమాదవశాత్తు అంగవైకల్యం సంభవించిన అంగవైకల్యం కూడా బీమా వర్తిస్తుందన్నారు. ఈ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసు కోవాలన్నారు. ఇందులో ఎన్రోల్ కాబడినవారు సహజ మరణం చెందితే 2 లక్షల రూపాయలు, అంగవైకల్యానికి 2 లక్షల రూపాయలు, ప్రమాదవ శాత్తు మృతి చెందితే 4 లక్షల రూపాయల బీమా లభిస్తుందన్నారు. ఈ కార్యక్ర మంలో నాబార్డ్ డిడిఎం అనురాధ, ఎపిజిబిఆర్ఎం మోహన్‌రెడ్డి, కెనరా బ్యాంకు డిఎం ఈరేష్, డిఆర్‌డిఎ, మెప్మా, డ్వామా పిడిలు నరసింప శారెడ్డి, విజయలక్ష్మి, వేణుగోపాల్‌రెడ్డి, జెడ్‌పి సిఇఒ భాస్కర్‌రెడ్డి, అగ్రికల్చర్ జెడి చంద్రనాయక్, డిప్యూటి లేబర్ కమీషనర్ రఘురాం, ఇతర బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.గౌతమి


బీమా పథకం పోస్టర్లను విడుదల చేస్తున్న కలెక్టర్, అధికారులు

# కళ్యాణమస్తు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్, మే 5 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ లో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పాల్గొన్నారు. అలాగే నగర మేయర్ మహమ్మద్‌వసీం, ఎంఎల్‌సి మంగమ్మ, రాష్ట్ర రజక కార్పోరేషన్ చైర్మన్ మీసాల రంగన్న, ఎపిఎస్ ఆర్టీసి రీజియన్ చైర్‌పర్సన్ మంజుల, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉమాదేవి, డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, సోషల్ వెల్ఫే ర్ డిడి విశ్వమోప ాన్‌రెడ్డి, డిటిడబ్ల్యుఒ అన్నాదొరై, పలువురు లబ్దిదారులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ గౌతమి మాట్లాడుతూ జిల్లాలోని వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీతోఫా పథకంలో 486 మంది ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ, దివ్యాంగ లబ్దిదారులకు 3.61 కోట్ల రూపాయలు నేరుగా లబ్దిదారుల ఖాతాలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి శుక్రవారం కంప్యూటర్‌లో బటన్ నొక్కి లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారన్నారు. ఇందులో ఎలాంటి దళారుల ప్రమేయం లేకుండా అర్హులందరికి జమైందన్నారు. అందుకు సంబంధించి మెగా చెక్కును జిల్లా అధికారుల సమక్షంలో కలెక్టర్ గౌతమి లబ్దిదారులకు అందచేశారు.


కళ్యాణమస్తు కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ఎం.గౌతమి, ప్రజాప్రతినిధులు


కళ్యాణమస్తు చెక్కును అందచేస్తున్న కలెక్టర్

# ఆసుపత్రిలో పనిచేసే శానిటేషన్, సెక్యూరిటీ గాడ్స్‌ను ఆప్కాస్‌లో చేర్చాలి

## - ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి

అనంతపురం, మే 5 ప్రభాతవార్త బ్యూరో

జిల్లా కేంద్రంలోని సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ గార్డ్‌కు కనీస వేతనం 26వేలు ఇవ్వాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి డిమాండ్ చేశ్యారు. ఈ మేరకు శుక్రవారం సర్వజన ఆసుపత్రి పరిశీలనకు వచ్చిన రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజినికి బాధితులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ.. ఆసుపత్రిలో పని చేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ గాడ్స్ చాలీ చాలని వేతనాలతో బ్రతుకులీడస్తున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం విడుదల చేసిన జిఓ నెంబర్ 549ను అనుసరించి నెలసరి 16వేల రూపాయలు వేతనం ఇవ్వాల్సి ఉండగా దానిని పూర్తిగా అమలు చేయడం లేదని అసహనం వ్యక్తం చేశారు. శానిటేషన్ కార్మికులకు ఈపిఎఫ్, ఈఎస్ఐ మినహా 11,200 వేతనం ఇస్తున్నారన్నారు. ఆ క్రమం లోనే సెక్యూరిటీ గార్డులకు 9,400 వేతనం ఇస్తున్నారన్నారు. ఈపిఎఫ్ సరైన రీతిలో జమచేయడం లేదని అనారోగ్యం పాలైన కార్మి కులు వారి ఆరోగ్యాన్ని మెరుగు పర్చు కోవడానికి ఈఎస్ఐ కార్డులు సైతం ఇవ్వలేదని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఎఐటియుసి జిల్లా అధ్యక్షు లు రాజేష్ గౌడ్, ఉప ప్రధాన కార్యదర్శి మల్లికా ర్జున, నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, జిల్లా కార్య దర్శి రాజు, మెడికల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు శ్రీనివాసులు, రామాంజినేయులు, నాయకులు మంజుల, శోభా, వెంకటేష్, భార్గవి, అంజలి రేష్మా, దుర్గా తదితరులు పాల్గొన్నారు.


మంత్రి రజనికి తెలియజేస్తున్న ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి

# ముగిసిన శ్రీలక్ష్మిగోల్కొండ వెంకటరమణస్వామి కళ్యాణ రథోత్సవం

## - ఘనంగా రాతిదూళం లాగుడు పోటీలు

శింగనమల, మే 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలో వెలిసిన శ్రీ గోల్కొండ వెంకట రమణస్వామి కళ్యాణ రథోత్సవం శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన రాతిదూ ళం పోటీలను సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి ప్రారంభిం చారు. అందులో మొదటి బహుమతి గార్లదిన్నె మండలానికి చెందిన రామాం జినేయులు 2వేల అడుగులు (మొదటి బహుమతి 40వేలు), కృష్ణాపురానికి చెందిన నాగేశ్వర్‌రెడ్డి 1670 (రెండవ బహుమతి 30వేలు), కృష్ణాపురం నాగరాజుగౌడ్, జయరామిరెడ్డిల ఎద్దుల 1639 అడుగులు లాగి (3వ బహు మతి 20వేలు), కుందనం కోట చెన్నప్ప ఎద్దులు 1600 అడుగులు (4వ బహుమతి రూ.10వేలు), మహేంద్రర్‌రెడ్డి కల్లుమడి, నాగరాజు కోనం ఉప్పల పాడు 987 అడుగులు(5వ బహుమతి రూ.5వేలు) సాధించారు. మొదటి బహుమతి పొప్పెర్ల గోవిందరెడ్డి గొల్లారెడ్డి, రెండవ బహుమతి, పొప్పెర్ల మధుసూధన్‌రెడ్డి, మూడవ బహుమతి మత్స్యకారుల సంఘం శింగనమల, నాల్గవ బహుమతి పూల గోవిందరాజులు, శంకర్ నారాయణ, 5వ బహు మతి నీరుగంటి రామాం జినేయులు విఆర్‌ఓ, ప్రతి కాడికి బహుమతులు కోను కంప్లీషన్ బహుమతిగా రూ.3వేలు కొప్పెర్ల నాగవ ర్ధన్‌రెడ్డి (వైకాపా జిల్లా యువజన ప్రధాన కార్యద ర్శి) అందజేశారు. వచ్చిన భక్తులకు సుంకర శేషు లక్ష్మి, సుంకర రమణ, సుం కర ఫ్యామిలీవారు చిన్న జలాలపురంకి చెందిన వారు అన్నదానం చేశారు.


రాతిదూళం లాగుడు పోటీలను ప్రారంభిస్తున్న బొమ్మనశ్రీరామిరెడ్డి


గోల్కొండ వెంకట రమణ స్వామి ఫైల్‌ఫోటో

## పవన్‌కళ్యాణ్‌ను విమర్శించే స్థాయి ఎమ్మెల్యే అనంతకు లేదు
### - ప్రతిపక్ష నేతల సహజ కలయికతోనే వైసీపీ వెన్నులో వణుకు - జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్

అనంతపురం అర్బన్, మే 5 ప్రభాతవార్త

జనేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్‌ను విమర్శించే స్థాయి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరా మిరెడ్డికి లేదని జనసేన అధ్యక్షులు టి.సి.వరుణ్ అన్నా రు. పవన్ కళ్యాణ్ పట్ల అనంత వెంకటరామిరెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ప్రజా స్వామ్యంలో ప్రతిపక్ష నాయకులు కలవడం అత్యంత సహజం. ఆ క్రమంలోనే తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కలిశారని, దీంతో ఇక తమ ప్రభుత్వానికి చెల్లుచీటినే అన్న భయంతో వైసీపీ వెన్నులో వణుకు మొదలైంది అన్నారు. జనసేన అధ్యక్షులు ఎవరి పల్లకి మొయ్యడానికి సిద్దంగా లేరని, ప్రజలను భక్షించుకు తింటున్న వైసీపీ పాలనకు చరమగీతం పాడేందుకు నడుం బిగించారన్నారు. తమ అధ్యక్షులు తీసుకునే నిర్ణయానికి జనసైనికులు అంద రూ కట్టుబడి ఉంటారని మరొకసారి ఎమ్మెల్యే అనంత ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని వరుణ్ స్పష్టం చేశారు.


టిసి వరుణ్

## అనంతపురంకు వచ్చిన మోంట్రా ఎలక్ట్రిక్ సూపర్ ఆటో
### - ఆజాద్‌నగర్ అంజన ఎలక్ట్రానిక్స్‌లో అందుబాటులో టెస్ట్ డ్రైవ్

అనంతపురం కల్చరల్, మే 5 ప్రభాతవార్త

మురుగప్ప గ్రూప్‌కు చెందిన ఎలక్ట్రిక్ త్రీ వీలర్ అయిన మోంట్రా ఎలక్ట్రిక్ సూపర్ ఆటో, ఆంధ్ర ప్రదేశ్‌లోని అనంతపురం మార్కెట్లను చే రుకుంది. ఇక్కడ టెస్ట్ రైడ్లకు అందుబాటులో ఉంది. మరే ఇతర ఆటో కంటే ఆకర్షణీయమై న, విభిన్నమైన డిజైన్‌తో, పరిశ్రమలో అత్యధిక సర్టిఫైడ్ పరిధి 197కి.మీ. (వైవిధ్యమైన సవారీ పరిస్థితిలలో పరిధి 160 కి.మీ)ను ఒకే చార్జ్‌తో అందిస్తున్నది. శక్తివంతమైన మోటారుతో, సూ పర్ ఆటో ఇప్పటికే పరిశ్రమలో సంచలనం సృష్టించింది. వినియోగదారులు నేరుగా అనంతపురంలోని అంజన ఎక్ట్రిక్ వెహికల్స్, డీలర్షిప్‌ని సంప్రదించవ చ్చు లేదా కంపెనీ వెబ్‌సైట్ టెస్ట్ రైడ్‌బుక్ చేసుకోవచ్చని ఎండి కెకె పాల్ తెలిపారు.


మోంట్రా ఎలక్ట్రిక్ సూపర్ ఆటో

## డబ్ల్యూఎఫ్ఐ చీఫ్ బ్రిజ్ భూషణ్ సింగ్‌ను రద్దు చేయండి
### - లైంగిక వేదింపులకు పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేయండి


నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం


వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

రాప్తాడు, మే 5 ప్రభాతవార్త

డబ్ల్యూఎఫ్ఐ చీఫ్ బ్రిజ్ భూషణ్ సింగ్‌ను రద్దు చేయండని, లైంగిక వేదింపులకు పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేయాలని ఐసా రాష్ట్ర అధ్యక్షులు వేమన, ఐసా అనంతపురం జిల్లా నాయకులు మంజునాథ్ మాట్లాడుతూ.. దేశానికి పేరు ప్రతిష్టలు తెచ్చి పెట్టేందుకు అంతర్జాతీయ వేదికలపై పోరాడిన మహిళ రెజ్లర్లపై అర్తరాత్రి సమయంలో ఢిల్లీ పోలీసులు దాడికి దిగారు. దీనిని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోషియేషన్ పూర్తి ఖండిస్తుందని అదే విధంగా లైంగిక వేదింపులకు పాల్పడిన బిజెపి ఎంపి బ్రిజే భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేయాలని డిమా ండ్ చేస్తూ ఆందోళన చేస్తున్న ప్రాణంగం వద్ద అర్థరాత్రి భయా నక వాతావరణం సృష్టిం చారు. ఉన్నత స్థాయి పోలీసు లు అధికా రులు కూడా వారిని దుర్భాష లాడారు పోలీసుల అసభ్య ప్రవర్త నతో రెజ్లర్లు కన్నీటి పర్యం తమయ్యారు. మమ్మల్ని చంపాల నుకుంటే చంపేయండి కానీ మాకు న్యాయం చేయండి అంటూ తీవ్ర ఆవేదనకు గురయ్యారు. న్యాయంకావాలని నిరసన వ్యక్తం చేస్తుంటే అవమానాలకు గురి చేస్తున్నారని మల్లయోధులు వాపోయారు. పోలీసుల దాడిలో రెజ్లర్లు దుష్యంత్ తల పగిలింది. మరో రెజ్లర్ల్ రాకేష్ యాదవ్‌కు తీవ్రంగా గాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రావం కావడంతో వీరిద్దరిని రామ్‌మనో హర్ లోహియా ఆసుపత్రికి తరలించారు విష యాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్ర మంలో యూనివర్సిటీ నాయకు లు కృష్ణ, రాజు, వంశృ, అరుణ్ లోకే ష్ తదితరులు పాల్గొన్నారు.


**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా మా క్లయింట్ అయిన యన్.చంద్రనాయక్ తండ్రి యన్.సావేనాయక్ నివాసం: డోర్‌నెం.2/148-8, శారదానగర్ మారెమ్మ టెంపుల్ దగ్గర,ధర్మవరం.అనువారు తనకు హక్కు అనుభవంగల ఈ క్రింది షెడ్యూలు దాఖలు ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింకు డాక్యుమెంటు నెం.1112/1990 తేది:09-05-1990 మందల రామన్న,చిల్లా నరసమ్మ, ధర్మవరం గార్ల పేర్లతో వున్న డాక్యుమెంటు ధర్మవరం టౌను, కదిరి గేటు దగ్గర జిరాక్స్ సెంటర్ దగ్గర పోగొట్టుకొన్నానని తెలపడమైనది.కావున ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింకు డాక్యుమెంటు ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రసుకు తెలుపగలరు.

షెడ్యూలు

All that piece and parcel of land and building (of any) measuring an Extent of 96.18 sq yards bearing plot No.197, Comprised in survey numbers(s) 69 of Dharmavaram Village & Taluk, Boundaries: North: Nallapeta Adinarayana's land, South:Sere Naik's Plot No.198, East:Plot No.214,West: Road

JL.NARASIMHULU (Advocate) Anantapur

